నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
TMEDIA
11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 333
పేజీలు : 4
గురువారం 09.07.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN


ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




# ఇరాన్‌పై... భీకర దాడులు చేస్తాం








- ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటాం
- డెడ్లీ వార్నింగ్ ఇచ్చిన ట్రంప్

టీ మీడియా జులై 8,ఢిల్లీ బ్యూరో : కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన కొద్ది గంటలకే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్?కు డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. ఈ రోజు రాత్రి ఇరాన్?పై భీకర దాడులు చేస్తామని హెచ్చరించారు. ఇరాన్ చాలా దారుణంగా ప్రవర్తిస్తోందని, హర్మూజ్ జలసంధి వద్ద నౌకలపై డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేస్తోందని అన్నారు. అందుకే ఇరాన్ పౌర మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తామని, ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటామని అన్నారు. 2026 నాటో శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్?స్కీతో సమావేశం కావడానికి ముందు ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేసిన నేపథ్యంలో, యూఎస్? ప్రతిదాడులు ప్రారంభించింది. వరుసగా రెండో రోజు రాత్రి కూడా దాడులు చేయడానికి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే ట్రంప్? తాజా హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం. అవసరమైతే ఇరాన్? విద్యుత్? ప్లాంట్లు, డీశాలినేషన్? (సముద్రపు నీటిని శుద్ధి చేసే) ప్లాంట్?లను ధ్వంసం చేస్తామని ట్రంప్ స్పష్టం చేశారు. మంగళవారం ఖర్గ్ ద్వీపంపై దాడులు చేసినప్పటికీ, చమురు మౌలిక సదుపాయాలపై దాడులు చేయలేదని అన్నారు. అయితే ఇప్పుడు ఖర్గ్ ఐలాండ్?ను స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు.

## ఇరాన్ నాయకుల తీరుపై ట్రంప్ అసంతృప్తి


ఇరాన్ నాయకత్వం తీరుపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వారి చర్యలు చాలా దూకుడుగా ఉన్నాయని అభివర్ణించారు. పశ్చిమాసియాలో వారు అందరినీ బెదిరిస్తున్నారని, కానీ ఇకపై అలా జరగదని అన్నారు. చర్చల సమయంలో ఇరాన్ నేతలు పదేపదే తమ నిర్ణయాలను మార్చుకుంటున్నారని ఆరోపించారు. వారిని పిచ్చివాళ్లు అని సంబోధించారు. "వాళ్లు ప్రతిదానికీ అంగీకరిస్తారు. ఆపై ప్రెస్? కాన్ఫరెన్స్ పెట్టి మేము దీని గురించి అస్సలు మాట్లాడలేదని చెబుతారు. వారు పిచ్చివాళ్లు. వారిలో ఏదో లోపం ఉంది" అని అన్నారు.

## మళ్లీ మొదలైన దాడులు, ప్రతిదాడులు

మంగళవారం హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై టెహ్రాన్ దాడులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా యూఎస్ దళాలు ఇరాన్?పై దాడులు చేశాయి. 80కిపైగా ప్రాంతాలను టార్గెట్ చేసినట్లు యూఎస్? సెంట్రల్ కమాండ్? ప్రకటించింది. ముఖ్యంగా ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, కమాండ్ అండ్ కంట్రోల్ నెట్?వర్క్?లు, తీరప్రాంత రాడార్? వ్యవస్థలు, యాంటీ-షిప్ మిస్సైల్ క్యాపబిలిటీస్?, వ్యూహాత్మక జలమార్గంలో పనిచేస్తున్న 60కి పైగా ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్? కార్ప్స్? (ఐఆర్?జీసీ)కి చిన్న పడవలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది.ఈ దాడుల అనంతరం ఇరాన్ పార్లమెంట్ స్పీకర్? మొహమ్మద్? బాగెర్ గాలిబాఫ్? అమెరికాపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అమెరికా ద్వైపాక్షిక ఒప్పందాలను అనేక సార్లు ఉల్లంఘించిందని ఆరోపించారు. పశ్చిమాసియా శాంతి స్థాపన కోసం కుదిరిన 14 అంశాల అవగాహన ఒప్పందాన్ని యూఎస్ ఉల్లంఘించిందని పేర్కొన్నారు. అగ్రరాజ్యం తీవ్రమైన సైనిక, ఆర్థిక ఒత్తిళ్లు తెచ్చినా టెహ్రాన్ లొంగదని స్పష్టం చేశారు.

# గోదావరి బెల్ట్ కోల్‌బ్లాక్‌లు సింగరేణికి కేటాయించాలి

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**టీ మీడియా, జులై 8, హైదరాబాద్ బ్యూరో :** సింగరేణికి తాడిచర్ల-2 కేటాయింపు సంతోషకరమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వాస్తవాలను మరుగునపరిచి తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. 2013లో సింగరేణికి కేంద్ర ప్రభుత్వం లేఖ రాసిందని గుర్తు చేశారు. యూపీఏ హయాంలోనే తాడిచర్ల-2ను సింగరేణికి కేంద్రం కేటాయించిందని వెల్లడించారు. తాడిచెర్ల-2 బొగ్గు గనులను వేలం లేకుండానే సింగరేణి సంస్థకు కేటాయించినట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో భట్టి విక్రమార్క ఈ విధంగా వ్యాఖ్యానించారు.

### ఇప్పటివరకు పెండింగ్‌లోనే

గిరిజన ప్రాంతాల్లోని బొగ్గును ప్రభుత్వ సంస్థలు తప్ప మరొకరు చేయకూడదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి అవసరాల దృష్ట్యా కేంద్రానికి లేఖ రాస్తే కేంద్రం కేటాయించిందని చెప్పుకొచ్చారు. గతంలోనే కేటాయిస్తే 2013 నుంచి ఇప్పటివరకు పెండింగ్?లో పెట్టారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బ్లాక్ కేటాయింపు జరిగిందని అయితే మైనింగ్ లీజు కోసం అనుమతి ఇవ్వలేదని తెలిపారు.కొత్త చట్టం ప్రకారం తాడిచర్ల-2 సింగరేణికి ఇవ్వబోమని ఆయన అన్నారు. యాక్టు రావడానికి ముందే సింగరేణికి తాడిచర్ల-2 కేటాయించారని తెలిపారు. ప్రధానిని, కేంద్రమంత్రులను కలిసి వాస్తవాలను వారి ముందుంచామన్నారు. మైనింగ్ లీజు పెండింగ్ పెట్టడం వల్ల సింగరేణికి నష్టమని వివరించామని చెప్పారు. గోదావరి బెల్ట్ కోల్ బ్లాక్‌లను వేలం లేకుండా సింగరేణికి ఇవ్వాలని కిషన్‌రెడ్డిని కోరామన్నారు. వేలం లేకుండా ఇస్తే కొత్త బ్లాక్‌లు కేటాయించినట్లు అవుతుందని తెలిపారు.

### బ్లాక్-3లో మైనింగ్ చేయడానికి వీలులేదు

2022లో గిరిజన ప్రాంతంలో వేలం వేసి ప్రైవేటుకు అప్పగించారని ప్రస్తావించారు. గిరిజన ప్రాంతంలో మైనింగ్ ప్రక్రియను గిరిజనులు లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే చేయాలనేది చట్టమని గుర్తు చేశారు. 2022లో కోయగూడెం బ్లాక్-3 వేలం వేసి ప్రైవేటు సంస్థకు అప్పగించారని అన్నారు. నాటి నుంచి బ్లాక్-3లో మైనింగ్ చేయడానికి వీలులేదన్నారు. ఈ నేపథ్యంలో ఇది పెండింగ్‌లో ఉందన్నారు.

వేల కోట్లు నష్టం వచ్చింది : సింగరేణికి తాడిచర్ల-2 అప్పగించకపోవడం వల్ల వేల కోట్లు నష్టం వచ్చిందని భట్టి విక్రమార్క అన్నారు. సీఎం ఒత్తిడికి స్పందించి మైనింగ్ అనుమతి ఇవ్వడం సంతోషకరమని చెప్పారు. మైనింగ్ అనుమతించారు అయితే కోల్‌బ్లాక్ కేటాయించామనడం సరికాదని ఆయన అన్నారు. తెలంగాణపై ప్రేమ ఉంటే గోదావరి బెల్ట్ కోల్‌బ్లాక్‌లు సింగరేణికి కేటాయించాలని కోరారు.

### ఇలా చేయడం ఇదే తొలిసారి

తాడిచెర్ల-2 బొగ్గు గనులను వేలం లేకుండానే సింగరేణి సంస్థకు కేటాయిస్తున్నట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్మిక సంఘాలు అలాగే సింగరేణి యాజమాన్యం నుంచి విజ్ఞప్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పలుమార్లు చర్చించినట్లు వివరించారు. చివరగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. 2020 తర్వాత ప్రభుత్వ రంగ సంస్థకు వేలం లేకుండా బొగ్గు గనులను కేటాయించడం ఇదే తొలిసారని ఆయన తెలిపారు. సమగ్ర న్యాయపరమైన సలహాలు తీసుకున్న తర్వాతే తాడిచెర్ల-2 గనుల ఫైల్?పై సంతకం చేసినట్లు ఆయన వివరించారు.

### అప్పట్లో ఎలాంటి స్పందనా రాలేదు

గతంలో ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఉన్న సమయంలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులు తాడిచెర్ల-2 గనులను సింగరేణికి కేటాయించాలని కేంద్రానికి లేఖలు రాశారు. అయినా అప్పట్లో కేంద్రం నుంచి ఎలాంటి స్పందనా రాలేదు, ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. కానీ నేడు తమ ప్రభుత్వం ఆ పనిని పూర్తి చేసిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సింగరేణిలో ఉత్పత్తి తగ్గుతోందని ప్రస్తావించారు. ఉపాధి అవకాశాలు తగ్గుముఖం పట్టాయన్నారు. వీటితో పాటు అప్పుల భారం కూడా పెరుగుతోందని చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో వేలం ద్వారా కాకుండా నామినేషన్ పద్ధతిలో తాడిచెర్ల-2 బొగ్గు గనులను కేటాయించడం సంతోషకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు.

# పవన్‌కల్యాణ్ అభిమాని మృతి

### కోరిక నెరవేరకుండానే మృత్యు ఒడిలోకి!



**టీ మీడియా, జులై 8, హనుమకొండ :** ఆంధ్రప్రదేశ్? ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?కు వీరాభిమాని అయిన హనుమకొండకు చెందిన పొనుగంటి నిరంజన్ (17) మృతి చెందారు. జన్యుపరమైన సమస్యలతో అరుదైన వ్యాధితో సతమతమవుతూ, ఎదుగుదల లోపించి మంచానికే పరిమితమైన నిరంజన్‌ను గత నెలలో ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్? పరామర్శించారు. ఇటీవల అతడి ఆరోగ్యం మరింత క్షీణించడంతో తల్లిదండ్రులు అతడికి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. హాస్పిటల్?లోనే చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి నిరంజన్ కన్నుమూశారు. నిరంజన్? మృతిపట్ల ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్? కల్యాణ్? ఎక్స్? వేదికగా స్పందించారు. తన అభిమాని మృతిపట్ల సంతాపం తెలిపారు. మరోవైపు నిరంజన్ కుటుంబానికి ప్రముఖ నటుడు సోనూసూద్ వీడియో కాల్? ద్వారా పరామర్శించారు.

నిరంజన్ మరణవార్త నా హృదయాన్ని కలచి వేసింది నిరంజన్ ఇక లేడనే వార్త తన హృదయాన్ని కలచి వేసిందని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్? కల్యాణ్? సామాజిక మాధ్యమం ఎక్స్?లో పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం హనుమకొండలోని నిరంజన్? ఇంటికి వెళ్లి కలిసిన ఆ క్షణాలు ఇంకా తన మదిలో సజీవంగానే ఉన్నాయని పేర్కొన్నారు. తీవ్రమైన అనారోగ్యంతో పోరాడుతూనే తన కొసం ఎదురు చూసిన చిన్నారి, తనను చూడగానే అతని ముఖంపై ఆ చిరునవ్వు ఇవన్నీ ఎప్పటికీ మరువలేని జ్ఞాపకాలుగా నిలిచిపోతాయన్నారు. అతడి శరీరం వ్యాధితో పోరాడినప్పటికీ, మనసు మాత్రం అపారమైన ధైర్యంతో నిలిచిందని పవన్ కల్యాణ్ తన పోస్టులో పేర్కొన్నారు. అంతటి బాధను అనుభవిస్తూ కూడా జీవితంపై అతడు చూపిన ఆశ, ఆత్మవిశ్వాసం ఎంతో విలువైనవని అన్నారు. అలాంటి ధైర్యవంతుడైన చిన్నారి ఇంత త్వరగా మనల్ని విడిచి వెళ్లిపోవడం ఎంతో బాధాకరమని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. నిరంజన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### 'ఓజీ-2' చూద్దామనే కోరిక నెరవేరకుండానే

జూన్? 17న నిరంజన్‌ను కలిసినప్పుడు పవన్ కల్యాణ్ ఎంతో ఆత్మీయంగా హత్తుకుని బాలుడికి ధైర్యం చెప్పారు. అతడితో సెల్ఫీ తీసుకున్నారు. నిరంజన్?కు తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. 'తనకు కుక్కపిల్లను పెంచుకోవాలని ఉందని' నిరంజన్ పవన్? కల్యాణ్?తో చెప్పగా'కొని పంపిస్తా చిన్నా' అంటూ హామీ ఇచ్చారు. నిరంజన్? కోరినవి వెంటనే అందించాల్సిందిగా పవన్? కల్యాణ్? తన టీం మెంబర్స్?ను ఆదేశించారు.తన అభిమాన హీరో తాను అడిగిన వెంటనే కానుకలు పంపారని నిరంజన్ ఎంతో సంబురపడ్డాడు. నిరంజన్? కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం చేశారు. పవన్? కల్యాణ్ బాలుడిని కలిసినప్పుడు అతనికి చిరకాలం గుర్తుండిపోయేలా ఓ నోట్? రాసి ఇచ్చారు. 'ప్రియమైన నిరంజన్?కు ప్రేమతో - దుర్గామాత ఆశీస్సులతో చల్లగా ఉండాలని కోరుకుంటున్నా' అని డైరీలో రాశారు. అలాగే 'ఓజీ-2' సినిమా తీస్తే అందులో నువ్వే నా స్పెషల్ గెస్ట్' అని, కలిసి సినిమా చూద్దామని పవన్ కల్యాణ్ ఇటీవల నిరంజన్?ను కలిసిన సందర్భంగా? చెప్పారు. ఈలోపే ఇంత విషాదం జరగడం పవన్ అభిమానులను తీవ్రంగా కలిచివేస్తోంది.

### నిరంజన్ కుటుంబానికి సోనూసూద్ పరామర్శ

నిరంజన్? మరణవార్త తెలుసుకున్న ప్రముఖ సినీ నటుడు సోనూసూద్ వీడియో కాల్? ద్వారా అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు.



# వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళి

టీ మీడియా, జులై 8, హైదరాబాద్ బ్యూరో : ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి, ప్రజా నాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్‌లోని వైఎస్ఆర్ నివాసానికి చేరుకుని ఆయనకు ఘన నివాళు లర్పించారు. అక్కడ ఏర్పాటు చేసిన వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు కుందురు రఘువీర్ రెడ్డి, రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ తదితర ప్రముఖ కాంగ్రెస్ నేతలు పాల్గొని వైఎస్సార్‌ను భక్తిశ్రద్ధలతో స్మరించుకున్నారు.

### ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్ పథకాలు

వైఎస్ఆర్ నివాళి అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి పాలనా కాలంలో ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంక్షేమ కార్యక్రమాలు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని కొనియాడారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆయన పేదల కోసం అమలు చేసిన ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్ వంటి పథకాలు సమాజంలో విపరీతమైన మార్పులు తెచ్చాయని గుర్తుచేశారు. నిరుపేదలు, రైతులు, విద్యార్థుల అభ్యున్నతి కోసం వైఎస్సార్ అందించిన విశేష సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని, ఆయన చూపిన ప్రజా సంక్షేమ బాటలోనే ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రజాపాలనను అందిస్తుందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.


# విద్యార్థులకు ప్రభుత్వం తీపి కబురు

### - హాస్టళ్లు, గురుకులాల మెస్ ఛార్జీల పెంపు

**టీ మీడియా, జులై 8,అమరావతి బ్యూరో :** బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రభుత్వ వసతిగృహాలు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు చెల్లించే డైట్ ఛార్జీలను 10 శాతం పెంచాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఇస్తున్న డైట్ ఛార్జీల్లో 10 శాతం పెంచాలని ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.రాష్ట్ర సచివాలయంలో సంక్షేమ శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సందర్భంగా విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, వచ్చే ఏడాది నుంచి పెంచుదామని ఆర్థిక శాఖ అధికారులు సూచించినా, ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచే డైట్ ఛార్జీల పెంపు వర్తింపజేయాలని సీఎం స్పష్టం చేశారు. బలహీనవర్గాల విద్యార్థుల కోసం డైట్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల జీవితాల్లో విద్య ద్వారానే మార్పు వస్తుందని తెలిపారు. దీనికి తగినట్టుగానే వారికి అన్ని రకాల అవకాశాలు కల్పించాలన్నారు.మెరుగైన విద్య, మౌలిక సదుపాయాలతో పాటు పౌష్టికాహారాన్ని అందించాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు డైట్ ఛార్జీలు పెంచుతున్నామని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు లబ్ది చేకూర్చే విషయంలో వారికి కలిగే ప్రయోజనాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సీఎం అన్నారు. సంక్షేమ శాఖలకు చెందిన విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని స్పష్టం చేశారు. అందులోభాగంగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున గురుకులాల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలని వ్యాఖ్యానించారు.

### పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా చర్యలు

హాస్టళ్ల స్థానంలో గురుకులాల నిర్మాణం చేపట్టేందుకు పెద్దపీట వేయాలని సీఎం ఆదేశించారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో నెట్‌జీరో విధానాన్ని అమలు చేయడం వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో విశ్లేషించాలన్నారు. బయో డైవర్శిటీ పార్కుల తరహాలో గురుకులాలను నిర్వహించాలని సూచించారు. మెరుగైన వసతులు, మౌలిక సదుపాయాలతో గురుకులాలను నిర్మిద్దామన్నారు. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్ల మెయింట్?నెన్స్ గ్రాంట్ ఇవ్వాలని స్పష్టం చేశారు. దీని నిమిత్తం రూ.100 కోట్లు కేటాయిస్తున్నామని వెల్లడించారు.హాస్టళ్లు, గురుకులాల్లో చదివే విద్యార్థులను ఉన్నత విద్య, పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచేలా శిక్షణ ఇప్పించాలని తెలిపారు. పోటీ పరీక్షలకు గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. విద్యతో సమానంగా శిక్షణ అందించాలని తెలిపారు. బెస్ట్



టీచర్స్ నియమించి క్వాలిటీ ట్రైనింగివ్వాలని ఆదేశించారు. హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటూ ప్రతిభ కనబరిచే ఇంటర్ విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ప్రారంభించాలని అన్నారు.

# కొండా సురేఖ ఫిర్యాదుపై కడియం శ్రీహరి ఫైర్..



• **వివరణ ఎందుకు ఇస్తా?**

**టీ మీడియా, జులై 8, హైదరాబాద్ బ్యూరో:** దేవాదాయ శాఖ అధికారులతో తాను ఎలాంటి అధికారిక సమీక్ష నిర్వహించలేదని, ఈ విషయంలో ఎవరికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం తనకు లేదని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ప్రోటోకాల్ ఉల్లంఘించారంటూ మంత్రి కొండా సురేఖ తనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేయడంపై కడియం తీవ్రంగా స్పందించారు.

వివరణ ఇచ్చే ప్రసక్తే లేదు

ముఖ్యమంత్రికి కొండా సురేఖ చేసిన ఫిర్యాదును కడియం శ్రీహరి పూర్తిగా కొట్టిపారేశారు. ప్రజాప్రతినిధిగా ఎల్లప్పుడూ నిబంధనలకు లోబడే వ్యవహరిస్తానని ఆయన పేర్కొన్నారు. అవగాహన లోపంతోనే తనపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తాను ఎలాంటి తప్పు చేయనప్పుడు, ఎవరికీ సమాధానం చెప్పుకోవాల్సిన పనిలేదని తేల్చిచెప్పారు.

క్షేత్రస్థాయి పరిశీలన మాత్రమే

ఒక ఎమ్మెల్యేగా దేవాదాయ శాఖపై సమీక్షా సమావేశాలు జరిపే అధికారం తనకు లేదనే కనీస జ్ఞానం తనకు ఉందని కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు. "నా నియోజకవర్గ పరిధిలోని దేవాలయాల సమస్యలను పరిష్కరించడం కోసమే నేను దేవాదాయ శాఖ కమిషనర్, ఇతర అధికారులను కలిశాను. అది కేవలం స్థానిక సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం మాత్రమే. ఆలయాల అభివృద్ధికి నిధులు లేవని అధికారులు చెప్పడంతో, పనులకు సంబంధించిన అంచనాలను మాత్రమే సిద్ధం చేయమన్నాను. దీన్ని సమీక్ష అనడం సరికాదు" అని వివరించారు.

కాంట్రవర్సీలతో వార్తల్లో నిలవాలని చూస్తున్నారు

ఈ వివాదంపై మంత్రి కొండా సురేఖ పేరు ఎత్తకుండానే కడియం శ్రీహరి పరోక్షంగా చరకలు వేశారు. ప్రస్తుతం రాజకీయాల్లో కొంతమందికి సరికొత్త అలవాట్లు మొదలయ్యాయని ఎద్దేవా చేశారు. నిత్యం ఏదో ఒక వివాదాన్ని సృష్టించి, వార్తల్లో నిలవడం ద్వారానే ప్రజల్లో మనుగడ సాగించవచ్చని కొందరు భావిస్తున్నారని విమర్శించారు. తన నియోజకవర్గ ప్రయోజనాల కోసం, అభివృద్ధి పనుల నిమిత్తం తానే ఎవరినైనా కలుస్తానని... అవసరమైతే మంత్రులను, స్వయంగా సీఎంను కలిసి నిధులు రాబడతానని కడియం శ్రీహరి స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి...

**-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



**టీ మీడియా, జులై 8,ఖమ్మం:** ఈ నెల 10వ తేదీన ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో డిప్యూటీ సీఎం సమగ్రంగా సమీక్షించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూలి రైతు భరోసా పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం రికార్డు సమయంలో రూ. 9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి సభ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో రైతులు హాజరయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి గ్రామం నుంచి ఎంతమంది రైతులు హాజరవుతారు, వారిని ఏ మార్గంలో ప్రయాణించాలి అనే అంశాలను ముందుగానే ఖరారు చేసి అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామం నుంచి రైతులు తరలివచ్చేందుకు ఆర్టీసీ బస్సులు తప్పని సరిగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మండలాల వారీగా వాహనాల పార్కింగ్ ప్రదేశాలను నిర్ణయించి, సభా ప్రాంగణానికి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను రూపొందించాలని తెలిపారు. సభా ప్రాంగణంలోని ప్రతి గ్యాలరీ వద్ద అధికారులు, సిబ్బందిని నియమించి నిరంతరంగా త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సభా ప్రాంగణం, రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రవేశ, నిష్క్రమణ ఏర్పాట్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని సూచించారు. త్రాగునీటి కేంద్రాలను ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో అధికారులు మ్యాప్ ద్వారా వివరించారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే నేపథ్యంలో పారిశుద్ధ్య ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని, తగినన్ని మొబైల్ టాయిలెట్లను నీటి సౌకర్యంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సభా ప్రాంగణంలో అత్యవసర వైద్య సేవల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా అధికారులు, పోలీసు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫారాల పంపిణీ లో పార్టీ బి ఎల్ ఏ లు పాల్గొనాలి



**టీ మీడియా, జులై 08 పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ లో బి ఆర్ ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ ఐ అర్ లో భాగంగా పెబ్బేరు మున్సిపల్ పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బిఎల్ఏ లను సమాయత్తం చేయాలని ఓటర్ల కు సంబంధించిన గణన ఫారాల పంపిణీ ఫారాల ను మన బి ఎల్ వో తో నింపించాలని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎం డి ఇంతియాజ్ పార్టీ కార్యకర్తలకు తెలియజేశారు బి ఎల్ ఏ -2 లా ద్వారా ఓటర్ల యొక్క పారాలను దగ్గరుండి తప్పులు లేకుండా ఓటర్ల జాబితా నుండి వారి పేర్లు తొలగిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటీ శ్రీదర్ పెబ్బేర్ పట్టణ పార్టీ అధ్యక్షుడు వి దిలిప్ కుమార్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు వనం రాములు యాదవ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి కౌన్సిలర్ లు హరి శంకర్ నాయుడు మన్యం ఎద్దుల సాయినాథ్ చిన్న ఎల్లరెడ్డి శ్రీరంగాపురం సింగిల్విండో అధ్యక్షులు జగన్నాథం నాయుడు గోవిందు వడ్డే రమేష్ దారంగుల శ్రీను సంబు రాము మధు వేణు మోహన్ శ్రీనివాస్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి సురేష్ వసంత్ భారతి రాములు శేఖరా చారి అఖిల్ పవన్ నిఖిల్ కురుమూర్తి రమేష్ కరన్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు



**టీ మీడియా, జులై 8 ,ఆత్మకూరు:** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న మున్సిపల్ చైర్మన్ జి నాగమణి , కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎన్ నాగేశ్వర్ , పట్టణ అధ్యక్షుడు ఈర్లదిన్న శ్రీను , ఐదో వార్డ్ కౌన్సిలర్ దండు శ్రీనివాసులు ,ఒకటో వార్డు కౌన్సిలర్ కోట్ల తిరుపతయ్య మనివర్ధన్ రెడ్డి , బాల మన్యం మహేష్ , తదితరులు ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి చిత్రపటానికి పూలమాలలు వేసి వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా చేసిన సంక్షేమ పథకాలు, బీద పలుగు బలహీన వర్గాలకు చాలా ఉపయోగపడ్డావని ఇప్పటి ప్రభుత్వం కూడా బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని మండల అధ్యక్షుడు నాగేశ్వర్ తెలిపారు.

## తల్లిని హత్య చేసిన కుమారుడికి జీవిత ఖైదు

**-అభినందించిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**




**టీ మీడియా జులై 8,టేక్మాల్:** కన్నతల్లిని హత్య చేసిన కేసులో నిందితుడికి జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.ఐదువేయిలు జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. ఈ కేసు వివరాల్లోకి వెళితే, టేక్మాల్ మండలం ఎల్పుగొండ గ్రామానికి చెందిన మోహన్ గారి సుదర్శన్ మద్యానికి బానిసై తరచూ తన భార్యను వేధించేవాడు. దీంతో ఆమె తన పుట్టింటికి వెళ్లిపోయింది. అనంతరం సుదర్శన్ తన తల్లి సత్యమ్మ వద్దకు వెళ్లి డబ్బులు కావాలని మద్యం మత్తులో తరచూ గొడవపడుతూ, దుర్భాషలాడుతూ, దాడులకు పాల్పడేవాడు. అలాగే తన భార్యను తిరిగి తీసుకురావాలని తల్లితో తరచూ వివాదానికి దిగేవాడు. ఈ క్రమంలో అర్ధరాత్రి మద్యం మత్తులో తల్లితో మరోసారి గొడవపడి, కర్రతో ఆమె తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలపాలైన సత్యమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు టేక్మాల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ కృష్ణ కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తు అధికారి (ఐఓ) అల్లాదుర్గ్ సీఐ రేణుక శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాధారాలు సేకరించి దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిపై చార్జిషీట్ దాఖలు చేశారు. కేసులో సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నీలిమ నిందితుడు మోహన్ గారి సుదర్శన్‌కు జీవిత ఖైదుతో పాటు రూ.ఐదువేలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ సమర్థవంతమైన వాదనలు వినిపించగా, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ కృష్ణ సమన్వయంతో పనిచేశారు. ఈ కేసులో తక్కువ సమయంలో దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు లైజన్ అధికారులు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.



## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**టీ మీడియా జులై 8, టేక్మాల్ :** ప్రజా సంక్షేమానికి చిరునామాగా నిలిచిన మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి జయంతి వేడుకలను టేక్మాల్ మండల కాంగ్రెస్ కార్యవర్గం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ముఖ్య నాయకులు మాట్లాడుతూ... ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, రైతు, పేద, విద్యార్థి, మహిళా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ స్వర్ణయుగ పాలన సాగించారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు, జలయజ్ఞం వంటి ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ఆయన కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తుచేసుకున్నారు. "వైఎస్సార్ ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం... ప్రజా సంక్షేమమే మా లక్ష్యం" అని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారుఈ నివాళి కార్యక్రమంలో టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ తిమ్మిగారి సుధాకర్, టేక్మాల్ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సుబేదార్ మణికిషన్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షులు షేక్ మజహార్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్ పాల్గొన్నారు. వారితో పాటు టేక్మాల్ మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, టేక్మాల్ మండల మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్వంచ శ్రీనివాస్ రెడ్డి, బక్క సిద్దులు మరియు ఇతర మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని మహానేతకు "జోహార్ వైఎస్సార్" అంటూ అంజలి ఘటించారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**టీ మీడియా, జులై 8, దేవరకద్ర:** మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండలం దుప్పల్లి గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, రాష్ట్ర పశుసంవర్ధక, యువజన క్రీడాల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి .దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ నాయకత్వంలో గజమాలతో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు. మదనపురం మండలం దుప్పల్లి గ్రామంలో మధ్యాహ్నం పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిర్వహిస్తున్న శంకుస్థాపన కార్యక్రమంలో పలు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో అనంతరం పలువురికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో స్థానిక దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తో కలిసి రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఎక్సైజ్ శాఖమంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు , రాష్ట్ర పశుసంవర్ధక, యువజన క్రీడాల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి పాల్గొన్నారు .ఇట్టి కార్యక్రమంలో దేవరకద్ర మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపాలిటీ చైర్మన్ లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, ఐ ఎన్ టి యు సి, సేవదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**టీ మీడియా, జులై 8 ,ఆత్మకూరు:** ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ నరేష్ కుమార్ , 8వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి జిందే జ్యోతి శ్రీనివాసులు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి ఈరోజు క్షేత్రస్థాయిలో పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. మొదటగా ఎస్ఐఆర్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం అమలవుతున్న ప్రాంతాలను సందర్శించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. సంబంధిత అధికారులు నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహిస్తూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం 8వ వార్డులోని జాతర మైదానం వద్ద డ్రైనేజీ సమస్యను పరిశీలించి, వర్షపు నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచే చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగించాలని ఆదేశించారు. తదుపరి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఇటీవల పూర్తయిన తాగునీటి సమస్య పరిష్కార పనులను పరిశీలించారు. ప్రస్తుతం విద్యార్థినులకు తగిన విధంగా తాగునీటి సరఫరా అందుతున్నట్లు నిర్ధారించి, భవిష్యత్తులో కూడా ఎలాంటి అంతరాయం లేకుండా నీటి సరఫరా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

అలాగే ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాలు, డ్రైనేజీ నిర్వహణను సమీక్షించి, ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించేందుకు అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పరామర్శించిన మున్సిపల్ చైర్మన్



**టీ మీడియా, జులై 8 ,పెబ్బేరు:** పెబ్బేరు మండలంలోని సేరుపల్లి గ్రామం దగ్గరయాపర్ల శేషన్న నాయుడు ద్వి చక్ర వాహనం అదుపుతప్పికింద పడి చెయ్యి కాలు ఫ్రాక్చర్ కావడంతో కొండపేట దగ్గర చికిత్స పొందుతున్న శేషన్న నాయుడును పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పరామర్శించారు ఈ సందర్భంగా శేషన్న నాయుడు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ అన్ని విధాలా అండగా ఉంటానని చైర్మన్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాటికొండ క్రిష్ణ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ వెంకటేష్ సాగర్, రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోకు ఘన స్వాగతం



**టీ మీడియా, జులై 8, టేక్మాల్ :** టేక్మాల్ మండల్ నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ గారు నేడు బొడ్మట్‌పల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నర్సరీ మరియు డంపింగ్ యార్డును పరిశీలించి, వాటి నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్, ఏపీఓ పౌలు, పంచాయతీ కార్యదర్శి రాందాస్ చౌహాన్ కలిసి నూతన ఎంపీడీవో సత్యనారాయణ గారిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడం, ప్రతి ఇంటికి ఐదు మొక్కలు అందించడం, ఖాళీ స్థలాలు (ఓపెన్ ప్లాట్లు) మరియు గ్రామ పరిసరాల్లో విస్తృతంగా మొక్కలు నాటడం, గ్రామాన్ని పచ్చదనంతో పాటు పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో గ్రామపంచాయతీకి అన్ని విధాలా సహకరిస్తానని ఎంపీడీవో సత్యనారాయణ గారు హామీ ఇవ్వగా, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ కూడా పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ తెలిపారు.

## వైయస్రాజశేఖర్ రెడ్డి జయంతి



**టీ మీడియా,8 ,జులై పెబ్బేరు :** మాజీ ముఖ్యమంత్రి డా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను పెబ్బేరు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు స్థానిక సుభాష్ చౌరస్తాలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,మున్సిపల్ మార్కెట్ వైస్ చైర్మన్లు విజయ్ వర్ధన్ రెడ్డి సుమిత్ర ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు యాపర్ల రాంరెడ్డి టౌన్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి తో పాటు నాయకులు వెంకటేష్ సాగర్ రంజిత్ కుమార్ సురేందర్ గౌడ్ మాలపల్లి సర్పంచ్ అశోక్ కొత్త టీసూగూర్ సర్పంచ్ దండు పద్మ అర్జున్ మాజీ ఎంపీపీ కురుమూర్తి కౌన్సిలర్లు శివసాయి తాటికొండ కృష్ణ గోవింద్ నాయుడు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



## దంపతుల ఆత్మహత్య కేసులో నిజాలు..

**-రూ. 20 లక్షల మోసం**

**టీ మీడియా, జులై 8, హైదరాబాద్ బ్యూరో :** ఐదు రోజుల క్రితం ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలో దంపతులు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటనలో ఊహించని, అత్యంత షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. బియ్యం వ్యాపారం చేసుకుంటూ ఇద్దరు పిల్లలతో ఎంతో సంతోషంగా సాగిపోతున్న ఆ కుటుంబాన్ని పక్కింటి దంపతులే మానసికంగా, ఆర్థికంగా వేధించి ఆత్మహత్యకు ప్రేరేపించినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. మతం మారాలంటూ వాళ్లు చేసిన తీవ్రమైన ఒత్తిళ్లు, అది కుదరకపోవడంతో వ్యాపారం పేరిట ఏకంగా రూ. 20 లక్షలు వసూలు చేసి మోసగించడం వల్లే రవికుమార్, శిరీష దంపతులు బలవన్మరణానికి పాల్పడ్డారని పోలీసులు నిర్ధారించారు. ముఖ్యంగా మృతుల కుమారులు అలాగే శిరీష తల్లిదండ్రుల నుంచి పోలీసులు వివరాలు సేకరించగా ఈ విస్తుపోయే విషయాలు వెల్లడి అయ్యాయి.

మతం మార్పిడి కోసం నిరంతర వేధింపులు

పోలీసుల కథనం ప్రకారం.. మృతులు రవికుమార్, శిరీష దంపతులకు వారి పక్కింట్లో నివసించే వెంకట్, ప్రమీల దంపతులతో మంచి పరిచయం ఉండేది. అయితే ఈ పరిచయాన్ని ఆసరాగా చేసుకున్న వెంకట్ దంపతులు.. రవికుమార్ కుటుంబంపై మతం మారాలంటూ ఒత్తిడి చేయడం ప్రారంభించారు. తమ మతంలోకి మారి, ప్రతీ ఆదివారం చర్చికి రావాలంటూ రవికుమార్ దంపతులపై నిరంతరం వేధింపులకు గురిచేసేవారు. మృదు స్వభావి అయిన రవికుమార్ అప్పుడప్పుడు వారి మాట కాదనలేక భార్యతో కలిసి ప్రార్థనలకు వెళ్లినా.. పూర్తిగా మతం మారడం తమకు ఇష్టం లేదని భార్య శిరీష ఖరాఖండీగా తేల్చి చెప్పింది. ఈ మత మార్పిడి వ్యవహారం కాస్తా రవికుమార్, శిరీషల మధ్య కూడా అప్పుడప్పుడు చిన్నపాటి వాగ్వాదాలకు కారణమైంది.

మతం మారలేదని కక్షతో ..

శిరీష మతం మారేందుకు ఒప్పుకోకపోవడంతో వెంకట్, ప్రమీల దంపతులు మరో వికృత పథకానికి తెరతీశారు. రెడీమిక్స్ కాంక్రీట్ వ్యాపారంలో పెట్టుబడి పెడితే భారీ లాభాలు వస్తాయని రవికుమార్ దంపతులను నమ్మించారు. ఎలాగూ మతం మారలేదు కదా.. కనీసం వ్యాపారంలోనైనా కలిసి పని చేద్దామని భావించిన రవికుమార్.. తన భార్య ఒంటిపై ఉన్న బంగారు నగలను బ్యాంకులో తాకట్టు పెట్టారు. అలా సమకూరిన రూ. 20 లక్షల నగదును వెంకట్ చేతిలో పెట్టి రెడీమిక్స్ వాహనాన్ని కొనుగోలు చేయించారు. ఒప్పందం ప్రకారం నెలకు రూ. 20 వేల ఆదాయం ఇస్తామని చెప్పిన వెంకట్.. కేవలం రెండు మూడు నెలలు మాత్రమే ఇచ్చి ఆ తర్వాత చేతులెత్తేశాడు. అటు చూస్తే బ్యాంకులో పెట్టిన బంగారానికి వడ్డీలు పెరిగిపోతుండటం, ఇటు పక్కింటి వాళ్లు డబ్బులు ఇవ్వకపోవడంతో రవికుమార్ దంపతులు తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారు. తాము నమ్మిన వాళ్లే మతం పేరుతో, వ్యాపారం పేరుతో ఇంతలా నమ్మకద్రోహం చేయడాన్ని తట్టుకోలేక, అప్పులు తీరే మార్గం కనిపించక చివరకు ఇద్దరు పిల్లలను వదిలి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు వేగవంతం చేశారు.



## సింగరేణికి గుడ్ న్యూస్

**- వేలం లేకుండానే తాడిచెర్ల బొగ్గుగని**

**-కేటాయించిన కేంద్రం**

**టీ మీడియా, జులై 8, హైదరాబాద్ బ్యూరో :** తాడిచెర్ల-2 బొగ్గు గనులను వేలం లేకుండానే సింగరేణి సంస్థకు కేటాయించినట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ప్రకటించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్మిక సంఘాలు అలాగే సింగరేణి యాజమాన్యం నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పలుమార్లు చర్చించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. 2020 తర్వాత ప్రభుత్వ రంగ సంస్థకు వేలం లేకుండా బొగ్గు గనులను కేటాయించడం ఇదే మొదటిసారి అని ఆయన పేర్కొన్నారు. సమగ్ర న్యాయపరమైన సలహాలు తీసుకున్న తర్వాతే తాడిచెర్ల-2 గనుల ఫైల్?పై సంతకం చేసినట్లు ఆయన వెల్లడించారు.

# ఢిల్లీలో పెట్రోల్ బాంబు దాడులకు
# ఐఎస్ఐ కుట్ర

- రైల్వే స్టేషన్, బస్టాప్, పోలీస్ లైన్సే టార్గెట్?

**టీ మీడియా, జులై 8,ఢిల్లీ బ్యూరో :** ఢిల్లీ పోలీసులు భారీ ఉగ్రకుట్రను భగ్నం చేశారు. పాకిస్తాన్? ఐఎస్?ఐ హ్యాండ్లర్? షెహజాద్? భట్టీ పర్యవేక్షణలో ఢిల్లీపై పెట్రోల్ బాంబు దాడులకు కుట్ర పన్నినట్లు వారు గుర్తించారు. బుధవారం ఢిల్లీ, పంజాబ్?లో ఆరుగురు అనుమానిత వ్యక్తులను ఢిల్లీ పోలీస్? స్పెషల్ సెల్ అరెస్టు చేసింది. వారిని తమదైన రీతిలో విచారణ చేయగా, ఈ కుట్ర గురించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.




### నిషేధిత యాప్స్ ద్వారా చాటింగ్?

దర్యాప్తు సమయంలో నిందితుల మొబైల్ ఫోన్ల నుంచి ఈ ప్రాంతాలకు సంబంధించిన వీడియోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు తాము రికార్డు చేసిన రెక్కీ వీడియోలను ఒక నిషేధిత మెసేజింగ్ అప్లికేషన్ ద్వారా ఐఎస్ఐ హ్యాండ్లర్? భట్టీకి పంపినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. భట్టీకి, నిందితులకు మధ్య జరిగిన సోషల్ మీడియా చాట్?లను కూడా రీస్టోర్ చేశారు.

### ఆ చాట్?లో ఏముంది?

జూన్ చివరి వారంలో భట్టీ, నిందితుడు దానిష్? (అలియాస్? చంద్ మియాన్) మధ్య జరిగిన సంభాషణలు దర్యాప్తులో బయటపడ్డాయి. ఆ చాట్?లో 'మెటీరియల్?' సాయంత్రంలోపు అందుతుందని, దానిని సేకరించాలని భట్టీ, దానిష్?కు తెలిపాడు. ఆ తర్వాత మెటీరియల్ అందిందా అని భట్టీ అడగగా, అంతా సేకరించామని దానిష్ సమాధానం చెప్పాడు. ఆ వస్తువులను సురక్షితంగా సిద్ధంగా ఉంచుకొని, దానిని ఆదేశాల కోసం వేచి ఉండాలని భట్టీ ఆదేశించాడు. కాగా ఈ చాట్?లో ప్రస్తావించిన 'మెటీరియల్?' ఢిల్లీలో పెట్రోల్ బాంబు దాడులకు చేయడానికి ఉద్దేశించిందేనని దర్యాప్తులో తేలింది. అంతకు ముందు పోలీసులు రాజ్?ఘాట్? వెనుక ఉన్న విజయ్? ఘాట్ నుంచి భారీగా బాంబులను స్వాధీనం చేసుకున్నారు.

### పాక్ నెట్?వర్క్?తో సంబంధాలు


ఇంతకు ముందు అరెస్టు చేసిన ఆరుగురు నిందితులకు, షెహజాద్? భట్టీ కోసం పనిచేస్తున్న మరో 10 మంది పాకిస్తానీ వ్యక్తులతో కూడా పరిచయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఉగ్రకుట్రలో వారి పాత్ర, ప్రమేయంపై దర్యాప్తు అధికారులు విచారణ జరుపుతున్నారు.

### ఎవరికి ఏ పని అప్పగించారంటే,

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, దానిష్? (అలియాస్ చంద్ మియాన్)కు ఢిల్లీలో రెక్కీ నిర్వహించడం, దాడికి ప్రణాళిక వేసే బాధ్యతను భట్టీ అప్పగించాడు. ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేస్తే దానిష్?కు రూ.20వేలు ఇస్తానని మాటిచ్చాడు. సల్మాన్ అనే మరో నిందితుడికి ఒక ప్రత్యేకమైన పని అప్పగించాడు. ఇతను దానిష్?కు సహకరిస్తూ, ఉగ్ర దాడులకు సంబంధించిన వీడియో తీసి, ఆ ఫుటేజ్?ని నేరుగా షెహజాద్? భట్టీకి పంపాలని చెప్పాడు. ఢిల్లీలోని షాహీన్? బాగ్?కు చెందిన తయ్యబ్?, ఐఎస్?ఐ పంపిన ఆయుధాలను అందుకోవడం, వాటిని అమ్మే పనులను చూసుకుంటున్నాడు. ఘజియాబాద్?లోని మోదీనగర్?కు చెందిన జుబేర్? ఖాన్? అమ్మర్?నర్ నుంచి ఆయుధాల కన్సైన్?మెంట్?ను తీసుకువచ్చాడు. మేరఠ్?కు చెందిన అలీ ఫజల్? ఆయుధాల విక్రయంలో బాధ్యత చూసుకున్నాడు. అమృత్?సర్?కు చెందిన మల్కిత్? సింగ్? ఈ నెట్?వర్క్?లో కీలక వ్యక్తి. ఇతను పాకిస్తాన్ నుంచి డ్రోన్ల ద్వారా పడేసిన ఆయుధాలను సేకరించి, వాటిని తమ ఉగ్ర నెట్?వర్క్?లోని మిగిలిన సభ్యులకు పంపిణీ చేసే బాధ్యత తీసుకున్నాడు. అయితే ఐఎస్?ఐ హ్యాండ్లర్? షెహజాద్ భట్టీతో సంబంధం ఉన్న రెండు మోడ్యూళ్లను ఛేదించిన తర్వాత, ఢిల్లీ పోలీసులు ఈ ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. సరిహద్దు అవతల ఉన్న పెద్ద నెట్?వర్క్?, ఇతర పాకిస్తానీ హ్యాండర్ల పాత్రపై ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నారు.

# గందరగోళంగా సర్?!

- ఎన్యూమరేషన్ ఫారాల్లో అన్నీ తప్పులే



**టీ మీడియా, జులై 8, హైదరాబాద్ బ్యూరో :** సాధారణ, మున్సిపాలిటీ ఎన్నికల్లో తప్పులతడకగా ఉన్న ఓటర్ల జాబితా మాదిరిగా ఎన్యూమరేషన్? ఫారాలు కూడా అలానే మారడంతో ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఒకే కుటుంబ సభ్యుల్లోని ఓటర్లు వేర్వేరు బూత్?లలో ఉంటుండగా తాజాగా పేర్లు ఒకరివి, ఫొటో మరొకరివి ప్రచురితం కావడంతో ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. మరోవైపు డబుల్? ఓటర్లు, చనిపోయిన ఓటర్లు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతం ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్? ఫారాలు బీఎల్వోల దగ్గర ఉన్నాయి. ఆ ఓటరు ఓ కాలనీలో ఉండగా మరో ?కాలనీ బూత్?లో ఎన్యూమరేషన్? ఫారం ఉంది. అలాంటి ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలు ఎక్కడ ఉన్నాయో తెలియని గందరగోళం నెలకొంటుంది. కరీంనగర్? నగరంలో మంకమ్మతోటలో పంపిణీ చేసిన ఎన్యూమరేషన్? ఫారంలో పేరు మహిళది ఉండగా ఫొటో వద్ద మాత్రం పురుషుడిది ప్రచురితమైంది. అయితే వాస్తవంగా ఓటరు గుర్తింపుకార్డు ఆధారంగా ఈ ఫారాలు రావాల్సి ఉండగా ఇందులోనూ ఫొటోలు తారుమారు ఎలా అవుతాయనది ప్రశ్నల్లానే మిగిలిపోతున్నాయి.

### బీఎల్వోలకు దొరకని ఓటర్లు

ఇక్కడ బూత్?స్థాయిలో ఉన్న ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్? ఫారాల చిరునామాలు దొరక్కపోవడంతో బీఎల్వోలు ఇబ్బందులు పడుతున్నారు. బూత్?లకు, ఇంటి నంబర్లకు తేడా ఉండటంతో వాటన్నింటినీ ఎలా పంపిణీ చేయాలని తలలు పట్టుకుంటున్నారు. బీఎల్వోల వెంట బీఎల్?ఏలు ఉంటే తప్ప సక్రమంగా పంపిణీ చేయడం సాధ్యం కావడం లేదనే అభిప్రాయముంది. చాలా చోట్ల రాజకీయ పార్టీలు నియమించుకున్న బూత్? లెవల్? ఏజెంట్లు క్షేత్రస్థాయిలో పని చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

### సర్‌లో మరిన్ని సమస్యలు ఇలా

ఎన్యూమరేషన్? పత్రంలో ఎస్?ఐఆర్?-2002 వివరాలను ఏ బాక్సులో నింపాలి. ఎలా నింపాలి అనేది ఓటర్లకు తెలియడం లేదు.ఒకవేళ 2002లో ఓటరుగా నమోదు అయితే ఆ వివరాలను ఎలా సేకరించాలి?ఆన్?లైన్?లో వివరాలు తీసుకుందామంటే ఓటరు పేరు నమోదు చేస్తే ఎస్?ఐఆర్?-2002తో మ్యాచ్? కావడం లేదు.చాలామంది ఓటర్లు పట్టణాలు, జిల్లాలు, రాష్ట్రాలు మారారు. అప్పటి వివరాలు ఇప్పుడు అందుబాటులో లేవు. ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలి?మరికొందరి ఓటర్ల చిరునామాలు మారాయి. ప్రస్తుతమున్న ఇళ్లకే కొత్త ఇంటి నంబర్లు వచ్చాయి. పోలింగ్?బూత్?ల కేంద్రాలు, నంబర్లు మారాయి.వందల్లో పోలింగ్?బూత్?లు ఉన్నాయి. ఏ బూత్?లో ఓటు ఉందో వెతకడం ఇబ్బందికరంగా మారుతోంది.ఎస్?ఐఆర్?-2002లో వివరాలు : ఎన్యూమరేషన్? పత్రాల్లో రెండు బాక్సుల రూపంలో కాలమ్?లు ఉన్నాయి. ఓటరుకు ఎస్?ఐఆర్?-2002లో ఓటు నమోదై ఉంటే ఫస్ట్? బాక్సు కాలమ్?లో ఆ వివరాలను ఎంట్రీ చేయాలి. అందులో ఓటరు పేరు, గుర్తింపు, జిల్లా, రాష్ట్రం, నియోజకవర్గం సంఖ్య, భాగం సంఖ్య, క్రమ సంఖ్య వివరాలను నింపాలి. అయితే చాలామందికి ఈ వివరాలు తెలియడం లేదు. పట్టణాలు, నగర ప్రాంతాల్లో ఉంటున్న, ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డ వారికి తమ పాత వివరాలను తెలుసుకోవడం కష్టంగా మారుతోంది. ఈసీఐనెట్ యాప్?లో, వెబ్?సైట్? ఎస్?ఐఆర్?-2002 వివరాలను తెలుసుకోవచ్చని ఎన్నికల సంఘం ప్రకటనలు చేస్తున్నా కూడా ఆన్?లైన్?లో వివరాలు సక్రమంగా రావడం లేదు. మరోవైపు పేర్లలో చిన్న తేడా ఉన్నా వాటి వివరాలు ఆన్?లైన్?లో చూపించడం లేదు.

# గల్లంతైన మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండ

- రూ.10 లక్షలు చొప్పున ఆర్థికసాయం

**టీ మీడియా, జులై 8,విశాఖ:** తీరంలో గల్లంతైన మత్స్యకార బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. ఫిషింగ్ హార్బర్ మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్?లో బాధిత కుటుంబాలను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున చెక్కులు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జులై 4న జరిగిన బోటు ప్రమాదంలో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. ఈ ఘోర ప్రమాదానికి గురైన బాధితుల కుటుంబాలను ఆయన నేడు (బుధవారం) స్వయంగా పరామర్శించి, ప్రభుత్వం తరపున తక్షణ సహాయం కింద ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.సముద్రంలో బోటు ప్రమాదం జరిగి మత్స్యకారులు గల్లంతయ్యారనే సమాచారం అందిన వెంటనే కూటమి ప్రభుత్వం అత్యంత వేగంగా స్పందించిందని మంత్రి తెలిపారు. ఇండియన్ నేవీ, కోస్ట్ గార్డ్ వంటి రక్షణ దళాల సమన్వయంతో యుద్ధప్రాతిపదికన సహాయక, గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు. లభించిన ప్రాథమిక, చిన్న సమాచార ఆధారంగా గల్లంతైన మత్స్యకారులంతా దురదృష్టవశాత్తూ మరణించి ఉంటారని భావిస్తున్నట్లు ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

### పిల్లల చదువులకు ప్రభుత్వం భరోసా

బాధిత కుటుంబాలు రోడ్డున పడకుండా ప్రభుత్వం తక్షణమే రూ.10 లక్షల పరిహార చెక్కులను పంపిణీ చేసిందని మంత్రి రవీంద్ర పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాల్లోని పిల్లల చదువుల బాధ్యతను పూర్తి స్థాయిలో ప్రభుత్వమే తీసుకుంటుంది, వారి భవిష్యత్తుకు ఎలాంటి ఢోకా లేకుండా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.దేశంలో లేదా మరే ఇతర రాష్ట్రంలోనూ బోటు ప్రమాద బాధితులకు ఇవ్వనంత గరిష్ట స్థాయి పరిహారాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం అందిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఇదే తరుణంలో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ హయాంలో మత్స్యకారులు ఇలాంటి ప్రమాదాలకు గురైతే ఒక్క రూపాయి కూడా ఇచ్చి ఆదుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు.

### ఆరుగురు జాలర్ల ఆచూకీ ఎక్కడ?

విశాఖ తీరంలో సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల ఉదంతం తీవ్ర విషాదాన్ని నింపింది. నాలుగు రోజులుగా సాగిన ఇండియన్ నేవీ, కోస్ట్ గార్డ్ సంయుక్త రెస్క్యూ ఆపరేషన్ ముగిసింది. మంగళవారం అర్ధరాత్రి 12 గంటల వరకు అధికారులు సముద్రంలో ముమ్మరంగా గాలింపు చేపట్టినప్పటికీ దురదృష్టవశాత్తూ తప్పిపోయిన ఆరుగురు జాలర్ల ఆచూకీ మాత్రం లభించలేదు.

### త్రిసభ్య కమిటీ వాస్తవ నివేదిక విడుదల

విశాఖ తీరంలో గల్లంతైన మత్స్యకారులపై త్రిసభ్య కమిటీ వాస్తవ నివేదికను విడుదల చేసింది. ఈ నెల 4న బోటు ప్రమాదం జరిగిందని నిర్ధరించింది. ఈ నెల 5 ఉదయం నుంచి గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రమాద సమయంలో ఏడుగురు మత్స్యకారులు ఉన్నారని నివేదికలో వెల్లడించారు. ప్రమాదం నుంచి కారె చిన్న అనే వ్యక్తి బయటపడ్డారని తెలిపారు. 72 గంటలపాటు గాలింపు చర్యలు చేపట్టారని కమిటీ నివేదికలో వెల్లడించింది. కారె చిన్నయ్య, కారె సితోడు, కారె గరగయ్య, రాగోతు బండయ్య, మేడా చినఅమ్మోరు, అప్పలరాజు గల్లంతైనట్లు ప్రకటించారు. గల్లంతైనవారి కుటుంబసభ్యులకు బీమా, ఇతర సాయానికి కమిటీ సమ్మతించిందని తెలిపారు. అలాగే గల్లంతైనవారి కుటుంబసభ్యులకు పరిహారం, ఇతర ధ్రువపత్రాలు ఇచ్చేందుకు కమిటీ సమ్మతించిందని త్రిసభ్య కమిటీ వాస్తవ నివేదికలో వెల్లడించింది.

## ఆత్మహత్య రైతుల పిల్లలకు
# ఉచిత విద్య

- ఆదర్శంగా నిలుస్తున్న కిసాన్ వీర్ కాలేజీ!

**టీ మీడియా, జులై 8, ఢిల్లీ బ్యూరో :** వ్యవసాయ సంక్షోభం, అప్పుల భారం, పంట నష్టాలతో దేశంలోని పలు ప్రాంతాల్లో రైతు ఆత్మహత్యలు ఇప్పటికీ ఆందోళన కలిగిస్తున్నాయి. అలాంటి కుటుంబాల్లో పిల్లల చదువు మధ్యలోనే ఆగిపోవడం, వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడం కనిపిస్తుంటుంది. అయితే మహారాష్ట్రలోని సతారా జిల్లా వాయి పట్టణంలో ఉన్న జనతా శిక్షణ్ సంస్థకు చెందిన కిసాన్ వీర్ మహా విద్యాలయం అలాంటి కుటుంబాలకు ఆశాకిరణంగా నిలుస్తోంది. రైతు ఆత్మహత్యలతో దెబ్బతిన్న కుటుంబాల పిల్లలకు ఇంటర్ నుంచి డిగ్రీ, అవసరమైతే పీజీ వరకు పూర్తిగా ఉచిత విద్య అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. పూర్తిగా వారి సంరక్షణ బాధ్యతల్ని కూడా స్వీకరిస్తోంది. మహారాష్ట్రలోనే ఇలాంటి చొరవ చూపిస్తున్న ఏకైక విద్యా సంస్థ ఇదేనని చెబుతున్నారు.2016లో జై కిసాన్ హాస్టల్?తో ప్రారంభమైన సేవ1962లో స్థాపించిన కిసాన్ వీర్ మహా విద్యాలయంస్వాతంత్ర్యసమరయోధుడు అబాసాహెబ్ అలియాస్ కిసాన్ వీర్ పేరుతో కొనసాగుతోంది. విదర్భ, మరాఠ్వాడ ప్రాంతాల్లో రైతు ఆత్మహత్యలు పెరుగుతున్న సమయంలో అప్పటి జనతా శిక్షణ్ సంస్థ అధ్యక్షుడిగా ఉన్నటువంటి కాంగ్రెస్ సీనియర్ నేత దివంగత ప్రతాప్?రావ్ భోస్లే మనసు చలించిపోయి ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బాధిత కుటుంబాల పిల్లల చదువు కోసం ఆయన ఒక కొత్త ఆలోచన చేశారు. 2016లో జై కిసాన్ ములాంచే వసతిగృహ్?ను (జై కిసాన్ బాలుర వసతి గృహం) ఏర్పాటు చేసి రైతు ఆత్మహత్యల బాధిత కుటుంబాల పిల్లలకు ఉచిత వసతి, భోజనం, విద్య అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు.



### 'అన్నీ ఫ్రీనే- ఏం ఫీజుల్లేవ్'

ఈ అద్భుతమైన చొరవ గురించి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గురునాథ్ ఫాగ్రే తెలిపిన వివరాల ప్రకారం, కళాశాల అధ్యాపకుల్ని విదర్భ, మరాఠ్వాడ జిల్లాలకు పంపించి జిల్లా కలెక్టర్లు, తహసీల్దార్ల నుంచి రైతు ఆత్మహత్యల బాధిత కుటుంబాల జాబితాను సేకరిస్తారు. అనంతరం ఆయా కుటుంబాలను స్వయంగా కలిసి పిల్లల్ని కాలేజీలో చేర్పిస్తారు. దీంతో చదువు మధ్యలో ఆగిపోయే పరిస్థితిలో ఉన్న ఎందరో విద్యార్థులకు ఉన్నత విద్య కొనసాగించే అవకాశం లభిస్తోంది. 11వ తరగతి నుంచి డిగ్రీ వరకు, అవసరమైతే పీజీ వరకు విద్యార్థులు ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదు. ట్యూషన్ ఫీజు, హాస్టల్, భోజనం, పుస్తకాలు, ఇతర అవసరాలన్నింటినీ సంస్థే స్వయంగా భరిస్తోంది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సబ్సిడీ లేకపోయినా పూర్తిగా సంస్థ సొంత వనరులతోనే నిర్వహించడం విశేషం.

### మామిడి తోటే ఆర్థిక ఆధారం

కిసాన్ వీర్ కళాశాల ప్రాంగణంలో 1990ల కాలంలో రెండు ఎకరాల స్థలంలో మామిడి మొక్కల్ని నాటారు. నేడు అదే మంచి ఆర్గానిక్ మామిడి తోటగా మారి ఈ కార్యక్రమానికి ప్రధాన ఆర్థిక వనరుగా కొనసాగుతోంది. హాపుస్, పాయ్రీ, కేసరి రకాల మామిడి పండ్ల విక్రయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని విద్యార్థుల చదువు, హాస్టల్ నిర్వహణ కోసం వినియోగిస్తున్నారు. ఈ ఏడాదిలోనే సుమారు రూ. 1.50 లక్షల ఆదాయం మామిడి విక్రయాల ద్వారా లభించినట్లు కళాశాల వెల్లడించింది. ఇంకా కాలేజీ సిబ్బంది ఇచ్చే విరాళాల్ని కూడా విద్యార్థుల ఉన్నత చదువులకు అయ్యే ఖర్చుల కోసం వినియోగిస్తున్నారు. హాస్టల్ సూపరిటెండెంట్ ప్రొఫెసర్ అమోల్ కవడే ఆధ్వర్యంలో విద్యార్థులే సేంద్రీయ వ్యవసాయం, కంపోస్టింగ్, గ్రాఫ్టింగ్ వంటి వ్యవసాయ పద్ధతుల్ని నేర్చుకుంటున్నారు. దీంతో చదువుతో పాటుగా ఉపాధికి ఉపయోగపడే నైపుణ్యాల్ని కూడా అలవర్చుకుంటున్నారు.

### కిసాన్ వీర్ కళాశాల విద్యార్థులు

గత పదేళ్లలో బీడ్, పరభణి, జల్?గావ్, లాతూర్, బుల్ధానా, అకోలా వంటి జిల్లాలకు చెందిన 90 మందికిపైగా రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాల పిల్లలు ఈ కార్యక్రమం ద్వారా చదువుకున్నారు. ఇలా చదువుకున్న వారిలో కొందరు పోస్టల్ డిపార్ట్?మెంట్, పోలీస్ శాఖ, సైన్యంలో ఉద్యోగాలు పొందగా, మరికొందరు లాయర్లుగా, సొంత వ్యాపారాల్లో రాణిస్తూ స్థిరపడ్డారు. దీంతో వారి కుటుంబాలు మళ్లీ ఆర్థికంగా, సామాజికంగా నిలదొక్కుకునే అవకాశం లభించింది. ఈ సంస్థ అందించిన తోడ్పాటు వల్లే తాము ఈ స్థాయిలో ఉన్నామని చెబుతూ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెబుతున్నారు. ఇక రైతు ఆత్మహత్యలతో దెబ్బతిన్న కుటుంబాల పిల్లలకు ఫ్రీ ఎడ్యుకేషన్, హాస్టల్ వసతి అందిస్తూ కిసాన్ వీర్ మహావిద్యాలయం సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సెర్చ్ ఆపరేషన్ ముగిసింది

- బాధిత కుటుంబాల్లో తీరని వేదనను మిగిల్చింది

**టీ మీడియా, జులై 8 , విశాఖ :** విశాఖ తీరంలో సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. తమ వారు తిరిగొస్తారని వేయి కళ్లతో ఎదురుచూసిన వారికి కన్నీరే మిగిలింది! గత నాలుగు రోజులుగా సాగిన ఇండియన్ నేవీ, కోస్ట్ గార్డ్ సంయుక్త రెస్క్యూ ఆపరేషన్ ముగిసింది. 72 గంటలపాటు కొనసాగిన సెర్చ్ ఆపరేషన్?ను ఇక ప్రయోజనం లేదని భావించి అధికారులు నిలిపివేశారు. అయితే బాధిత కుటుంబాల అభ్యర్థన మేరకు కోస్ట్?గార్డ్ సహాయక చర్యలను బుధవారం మధ్యాహ్నం 12 గంటల వరకు పొడిగించారు. అయినా దురదృష్టవశాత్తూ తప్పిపోయిన ఆరుగురు జాలర్ల ఆచూకీ మాత్రం లభించలేదు.దీంతో సెర్చ్ ఆపరేషన్? ముగిసిందని ఇవాళ అధికారులు ప్రకటించారు. మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకువచ్చాయా అన్న కోణంలో తీర ప్రాంతంలో తనిఖీ చేయాలని గస్తీదళాలకు ఆదేశాలిచ్చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 72 గంటల గాలింపు పూర్తవగానే తక్షణ సాయం, పునరావాస చర్యలుంటాయి. మరోవైపు రూ.5 లక్షల చొప్పున గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీంకు అవసరమైన పత్రాలను మత్స్యశాఖ సిద్ధం చేస్తోంది.జులై 1న విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి ఏడుగురు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లారు. అయితే బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ మార్పులు, ప్రతికూల పరిస్థితుల కారణంగా జులై 4న వీరు ప్రయాణిస్తున్న బోటు ప్రమాదానికి గురై సముద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనలో కారి చిన్న సురక్షితంగా బయటపడగా, మిగిలిన ఆరుగురు జాలర్లు సముద్ర గర్భంలో గల్లంతయ్యారు. గాలింపు చర్యలు ముగిసినట్లు ప్రకటించడంతో మత్స్యకార గ్రామాల్లో తీరని ఆవేదన నెలకొంది. తమ వారు క్షేమంగా తిరిగి వస్తారని వెయ్యి కళ్లతో ఎదురుచూసిన గంగపుత్రుల కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాయి. వారిని ఓదార్చడం ఎవరి తరం కావడం లేదు. ఇంటి పెద్దల ఆచూకీ లభించకపోవడంతో కుటుంబాన్ని ఎలా నెట్టుకురావాలంటూ హృదయవిదారకంగా రోదిస్తున్నారు. కడసారి చూపులకు కూడా నోచుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దృశ్యాలు స్థానికులను కంటతడి పెట్టిస్తున్నాయి.ఈ ఘోర ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించింది. బాధితుల కుటుంబాలను ఆదుకునేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. గల్లంతైన ఒక్కో మత్స్యకారుడి కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు విశాఖ జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్?ను ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.



మరోవైపు బాధిత మత్స్యకార కుటుంబాలను పరామర్శించేందుకు మత్స్యశాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఇవాళ విశాఖ చేరుకున్నారు. ప్రమాద తీవ్రతను, బాధితుల దీనస్థితిని స్వయంగా పరిశీలించనున్న ఆయన, ప్రభుత్వం తరపున ఆయా కుటుంబాలకు భరోసా ఇవ్వనున్నారు. కాగా ప్రమాద తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబాలకు మరింత పరిహారం అందే అవకాశం ఉందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నిధి అగర్వాల్

**టీ మీడియా, జులై 8 , తిరుమల :** నేడు ఉదయం వీఐపీ బ్రేక్? దర్శన సమయంలో పలువురు ప్రముఖులు తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు. సినీనటి నిధి అగర్వాల్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో నిధి అగర్వాల్ స్వామివారి సేవలో పాల్గొన్నారు. అంతకముందు ఆలయంలోకి వెళ్లిన నిధి అగర్వాల్ స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. హిందీలో రెండు,రెండు తెలుగు చిత్రాల్లో నటించే అవకాశం దక్కిందని నిధి చెప్పారు.



### శ్రీవారి సేవలో ప్రముఖులు

నేడు తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఎథిక్స్ కమిటీ ఛైర్మన్ ఘన్?శ్యామ్ తివారీ బృందం, అరకు ఎంపీ తనూజా రాణి, తెలంగాణ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, తమిళనాడు కళ్లకురిచ్చి నియోజకవర్గం ఎంపీ మలైయరసన్ లు వేర్వేరుగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం తర్వాత రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

### సర్వదర్శనానికి 24 గంటలు

తిరుమలలో టోకెన్లు లేని శ్రీవారి భక్తులకు సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. అన్ని కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. కంపార్టుమెంట్లన్నీ నిండి శిలాతోరణం వరకు క్యూలైన్?లో భక్తులు వేచి ఉన్నారు. మంగళవారం నాడు శ్రీవారిని 80,706 మంది భక్తులు దర్శించుకోగా, 34,838 మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.86 కోట్లు సమకూరినట్లు అధికారులు వెల్లడించారు.

### రూ.11 లక్షల విరాళం

తిరుమల తిరుపతి దేవస్థానానికి మంగళవారం రూ.11 లక్షల విరాళం అందింది. హైదరాబాద్?కు చెందిన ఎస్కే ఎంటర్ ప్రైజర్స్ సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.11 లక్షలు విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం చెక్కును అందజేశారు.

# ఎన్‌కౌంటర్‌లో లష్కరే ఉగ్రవాది హతం



**టీ మీడియా, జులై 8, ఢిల్లీ బ్యూరో :** జమ్ముకశ్మీర్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబా ఉగ్రవాదిని భద్రతా బలగాలు హతమార్చాయి. దక్షిణ కశ్మీర్‌లోని సైద్‌పొరా ప్రాంతంలో గత ఐదురోజులుగా దాక్కొని ఉన్న ఎల్?ఈటీ ఉగ్రవాదిని బలగాలు ఎన్‌కౌంటర్‌లో మట్టుబెట్టినట్లు జమ్ముకశ్మీర్ పోలీసులు ఎక్స్ వేదికగా ధ్రువీకరించారు. ఉగ్రవాది మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న బలగాలు అతడి వద్ద నుంచి భారీ ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని రికవరీ చేశారు.

ఐదు రోజుల క్రితం షోపియాన్‌లోని సైద్‌పొరా ప్రాంతంలోని దట్టమైన పండ్ల తోటలో ఇద్దరు ఉగ్రవాదులు నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు నిఘా కెమెరాల్లో రికార్డైంది. లష్కరే కమాండర్ జాకీర్ గనాయ్, అతని అనుచరుడు లతీఫ్ భట్ సంచరిస్తున్నట్లు గుర్తించారు. దీంతో జులై 3న షోపియాన్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్?ఓజీ), ఆర్మీకి చెందిన రాష్ట్రీయ రైఫిల్స్(ఆర్ఆర్), సీఆర్?పీఎఫ్ దళాలు సంయుక్తంగా ఈ సెర్చ్ ఆపరేషన్?ను ప్రారంభించాయి. ఆ ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి జల్లెడ పట్టాయి. రాత్రి వేళల్లో సైతం ఆపరేషన్ నిరాటంకంగా కొనసాగేలా ఆ ప్రాంతమంతా ప్రత్యేక లైట్లను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఉగ్రవాదులు బలగాలకు తారసపడగా కాల్పులు జరిపారుయ. వాటికి ప్రతిగా భద్రతా బలగాలు కూడా ఎదురుకాల్పులు జరిపాయి. ఇరువర్గాల మధ్య భీకర కాల్పులు జరిగాయి.

### మరో ఉగ్రవాది కోసం గాలింపు

అనంతరం అనంతరం ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం సమీపంలో ఉగ్రవాది మృతదేహాన్ని గుర్తించారు. అతడిని జాకిర్ అహ్మద్ గనీగా గుర్తించారు. ఘటనాస్థలికి సమీపంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి గుర్తించినట్లు పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఘటన అనంతరం మొత్తం ప్రాంతాన్ని భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. జాకిర్?తో పాటు ఉన్న మరో ఉగ్రవాది లతీఫ్ కోసం భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టారు. అతడు బయటకు వెళ్లకుండా తోట చుట్టూ విక్టర్ ఫోర్స్ దళాలు మోహరించారు. ఆధునిక సాంకేతిక పరికరాల సహాయంతో అడవులు, కొండ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు.

### 'పారిపోయినా దొరుకుతారు'

ఈ విజయవంతమైన ఆపరేషన్‌పై జమ్ముకశ్మీర్ పోలీసులు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందించారు. "ఎంత దూరమైనా పారిపోవచ్చు. కానీ తప్పించుకోలేరు. షోపియాన్‌లో ఎస్ఓజీ, రాష్ట్రీయ రైఫిల్స్, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో లష్కరే తోయిబాకు చెందిన ఓ ఉగ్రవాదిని మట్టుబెట్టాం" అని పేర్కొన్నారు.

### ఎవరీ జాకిర్ గనీ?

జమ్ములోని కుల్గాంకు చెందిన వ్యక్తి జాకిర్ గనీ. గత కొన్నేళ్లుగా లష్కరే తొయిబాలో కీలకంగా పనిచేస్తున్నాడు. గతంలో భద్రతా సిబ్బందిపై దాడులు, పౌరుల హత్యల కేసులు కూడా ఉన్నాయి. అప్పటి నుంచి అతడిపై నిఘా వర్గాలు దృష్టి ఉంది. అయితే గనీ 2023 సెప్టెంబర్ 27 నుంచి అదృశ్యమైనట్లు తెలుస్తోంది. ఇక గతేడాది ఏప్రిల్?లో జరిగిన పహల్గాం ఉగ్రదాడి దర్యాప్తు సమయంలో కూడా ఈ జాకిర్ పేరు వినిపించింది. ఆ కేసు దర్యాప్తులో భాగంగా జాకిర్‌కు సంబంధించిన ఓ ఇంటిని కూడా కూల్చేసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.

### 'ఆపరేషన్ షేరువాలి' కొనసాగుతోంది

ఇదిలా ఉండగా, జమ్ముకశ్మీర్? రాజౌరీ జిల్లాలో కూడా సెర్చ్ ఆపరేషన్? జరుగుతోంది. మంజాకోట్ సెక్టార్‌లో డోరిమల్-గంభీర్ ముగ్లాన్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు 'ఆపరేషన్ షేరువాలి' పేరుతో సెర్చ్? కొనసాగిస్తున్నాయి. మే చివరిలో ప్రారంభమైన ఈ ఆపరేషన్‌లో దట్టమైన అడవుల్లో తలదాచుకున్న ఉగ్రవాదులను గుర్తించి నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా భద్రతా సంస్థలు సమన్వయంతో చర్యలు చేపడుతున్నాయి. ప్రస్తుతం జమ్ముకశ్మీర్ వ్యాప్తంగా ఉగ్రవాద కార్యకలాపాలపై భద్రతా బలగాలు నిరంతర నిఘా కొనసాగిస్తున్నాయి.


T-MEDIA
T-MEDIA
TELUGU DIGITAL
మీ వార్త... మీ స్వరం...
టీ మీడియా తో ప్రతి ఇంటికీ!
టి మీడియా
డిజిటల్ మార్కెటింగ్ విభాగం
కేంద్ర ప్రభుత్వ డిజిటల్ మీడియా
ఐటీ ఎథిక్స్ కోడ్ 2021 కి అనుగుణంగా నడుస్తూ..
DP MC
(డిజిటల్ ప్రెస్ మీడియా కౌన్సిల్)
లో రిజిస్ట్రేషన్ అయిన
డిజిటల్ మీడియా
T-MEDIA NEWS
T-MEDIA NEWS
T-MEDIA NEWS
T-Media NEWS
డిజిటల్ మీడియా ఈ పేపర్ వెబ్సైటు
అమ్మకం కలవు / కొత్తగా తయారు చేసి కూడా ఇవ్వబడును.
మా సేవలు
వెబ్సైట్ డిజైన్ WEBSITE DESIGN
ఈ-పేపర్ డిజైన్ E-PAPER DESIGN
న్యూస్ పోర్టల్ డెవలప్మెంట్ NEWS PORTAL
డిజిటల్ మార్కెటింగ్ DIGITAL MARKETING
SEO సేవలు SEO SERVICES
మొబైల్ ఫ్రెండ్లీ డిజైన్ MOBILE FRIENDLY
యాడ్స్ మేనేజ్మెంట్ ADS MANAGEMENT
24/7 సపోర్ట్ 24/7 SUPPORT
ఎందుకు T-MEDIA?
కేంద్ర ప్రభుత్వ IT ఎథిక్స్ కోడ్ 2021 అనుగుణంగా
ప్రామాణికమైన వార్తా ప్రమాణాలు & నిష్పక్షపాత సేవలు
అత్యాధునిక డిజైన్ & టెక్నాలజీ
అనుభవజ్ఞులైన నిపుణుల బృందం
త్వరిత డెలివరీ & 100% సంతృప్తి
గమనిక:
PDF ఈ-పేపర్ను వెబ్సైట్లో అప్లోడ్ చేయడం,
లింకులను సోషల్ మీడియా ప్లాట్ఫార్మ్లలో
షేర్ చేయడం వంటి సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి.
ఎటువంటి ఉచిత సేవలు లేవు.
GST బిల్లు సౌకర్యం ఉంది.
సేవల వివరాలు మరియు ఛార్జీల కోసం
క్రింది నంబర్లను సంప్రదించండి.
వివరాలకు
కాల్ చేయండి
8919710365 | 7382990365
8500459365
నమ్మకం... నాణ్యత...
సురక్షితం... వేగవంతం...
మీ బ్రాండ్ కు
డిజిటల్ బలాన్నిస్తుంది మా సేవలు!
మీ వ్యాపారం ఎదుగుదలకు
మేము మీతో ఉంటాం!